విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు 'అగినపర్రు బాలికలు'

విశాలాంధ్ర-పమిడిముక్కల: కృష్ణా జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న పలుఅంశాలలో అగినపర్రు ఉన్నత పాఠశాల బాలికలు రాష్ట్ర స్థాయిలో జరిగే కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.ఎస్.ఎస్. ఫణికుమార్ తెలిపారు.బుధవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల మండల స్థాయిలో జరిగిన పోటీల్లో నెగ్గి అండర్ 14, అండర్17 బాలికల కబడ్డీ పోటీలు వల్లూరిపాలెం ఉన్నత పాఠశాల లో జరుగగా తమ పాఠశాల కు చెందిన పి.చంద్రకళ వి.విజయశ్రీ కె.హాసిని ఎం.పూర్ణిమ లు నియోజకవర్గ స్థాయిలో ఎంపికై జిల్లా జట్టు తరపున రాష్ట్ర స్థాయి కబడ్డీ ఆటకు ఎంపికైనట్లు తెలిపారు.బాలికలకు తర్ఫీదిచ్చిన ఇన్చార్జి పి.డి.కాటూరి రవీంద్ర బాబు ని ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ అభినందించారు.

కటకం ప్రసాద్‌కు పరామర్శ

విశాలాంధ్ర-పెడన: కృష్ణా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, రాము బుధవారం పెడన మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగ కుమారిప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా ఆయన నివాస గృహంలో కలిశారు. కటకం ప్రసాద్ ఇటీవల అస్వస్థత గురై శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి విధితమే. ఈ క్రమంలో ఉప్పాల రాము ఆయన ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. భగవంతుని కృపతో త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

రిజిస్ట్రేషన్లు పాత పద్ధతిలోనే కొనసాగించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : పొలాల రిజిస్ట్రేషన్ లో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అవలంబించిన కార్డు 2.0 ప్రైమ్ వెంటనే రద్దు పరచాలని మొవ్వ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోగల డాక్యుమెంట్ రైటర్లు బుధవారం నుంచి మొవ్వ కార్యాలయం సమీపంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. మొవ్వ దస్తావేజు లేఖర్ల వృత్తి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ దీక్షలలో దస్తావేజు లేఖర్లు, డీటీపీ ఆపరేటర్లు, స్టాంపు విక్రయిదారులు, అనుబంధ వృత్తిదారులు నల్ల బ్యాడ్జీలు ధరించినిరవధికంగా పెన్డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు.

వండర్ కిడ్స్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గుడివాడ : రోటరీ క్లబ్ యువజనోత్సవాలలో పట్టణస్థాయిలో జరిగిన వివిధ ప్రతిభ పోటీలలో వండర్ కిడ్స్ విద్యార్థులు కృష్ణ, దీరజ్, బాలాజీలు బహుమతులు సాధించడం అభినందనీయ మని స్కూల్ కరస్పాండెంట్ విష్ణుచైతన్య, ప్రిన్సిపల్స్ పులపా చంద్రశేఖర్, వడ్డాది కృష్ణకుమారిలు తెలిపారు. బుధవారం రాజేంద్రనగర్‌లోని వండర్ కిడ్స్ స్కూల్‌లో వివిధ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మచిలీపట్నం మూడు స్తంభాల సెంటర్ వద్ద శ్రీ సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాన్స్‌బేబీ డాన్స్‌లో వండర్ కిడ్స్ జూనియర్స్ సత్తా చాటి, పలు విభాగాలలో డాన్స్ కాంపిటీషన్ పోటీలలో మొదటి, రెండవ, మూడవ బహుమతులు కైవసం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ ఆర్య చైర్మన్ హర్షగౌతమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

30న సర్వసభ్య సమావేశం : ఎంపీడీఓ

విశాలాంధ్ర-బంటుమిల్లి :- ఈ నెల 30వ తేదిన జరగనున్న మండల సర్వసభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులందరూ తమతమ శాఖల పరంగా నివేదికతో రావాలని ఎంపిడిఓ జె స్వర్ణభారతి అన్నారు. ఈ సమావేశం బంటుమిల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వెలివెల తార శశి జ్యోత్స్నా కృష్ణ అధ్యక్షతన ఈ నెల 30 వ తేది శనివారం ఉదయం 11 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశమందిరం లో నిర్వహిస్తారని, ఎంపిడిఓ జె స్వర్ణభారతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలస్థాయి అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది హాజరుకావాలన్నారు. అధికారులెవ్వరు గైర్హాజరు కారాదని అన్నారు.

3 నుంచి 'జగనన్న ఆరోగ్య సురక్ష'

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోజగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను అక్టోబర్ మూడో తారీకు నుంచి 24 వ తారీకు వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు వైద్యాధికారి డాక్టర్. ఎం వేద రాజ్ పెదపూడిలో ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను బుధవారం తెలిపారు.

రూ.33 లక్షలతో రోడ్డు నిర్మాణం : ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ గ్రామ శివారు పెద్ద దళితవాడ నుండి చెరువుకొమ్ము క్రాస్ రోడ్డు వరకు సుమారు ఒక కిలోమీటర్ పైబడి జిల్లా పరిషత్ రోడ్డు పూర్తిస్థాయిలో శిధిలమై గుంతలపడి కనీసం నడవలేని పరిస్థితులు దాపురించిన సమయంలో "మా నమ్మకం నీవే జగనన్న" కార్యక్రమంలో భాగంగా ఆ వాడలో సమస్యల కోసం ఇంటింటికి తిరుగుతున్న సమయంలో ఆ గ్రామస్తులు జెడ్పి రోడ్డు విషయమై ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన కైలే తక్షణమే ఎమ్మెల్యే నిధులు రూ33 లక్షలు నిధులు వెచ్చించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, పామర్రు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్‌లు బుధవారం తెలిపారు.

చిరుధాన్యాలలో పోషకాలు ప్రొటీన్లు

విశాలాంధ్ర-పమిడిముక్కల: చిరుధాన్యాలలో పోషకాలు ప్రొటీన్లు ఎక్కువగా వుంటాయని వాటికి ఖర్చు కూడా తగ్గుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఝాన్సీ రాణి తెలిపారు. బుధవారం కృష్ణాపురం శివారు కొత్త హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు చిరుధాన్యాలు ఆహారం గా తీసుకోవాలని, వాటిలోని పోషకాలు ప్రొటీన్లు విటమిన్లు గురించి వివరించారు.తక్కువ ఖర్చు తో ఎక్కువ పోషకాలు కల్గిన వంటకాలు తయారుచేసి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరంకి బులుసమ్మ వైఎస్ యంపిపి గంజాల సీతారామయ్య ఎ.ఎన్.యం.సుమలత ఆశ వర్కర్లు గర్భవతులు బాలింతలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అంగన్వాడి పోస్టులకు దరఖాస్తులు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- అర్హులైన వివాహిత మహిళలు అంగన్వాడి కేంద్రాలలోని సహాయకురాలు పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ బంటుమిల్లి ప్రాజెక్ట్ అధికారిణి ఎం సముద్రవేణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిదిలోని బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలలోని గ్రామాలలో ఉన్న అంగన్వాడి సహాయకురాలి పోస్టులు కాళీ అవడంతో వాటిలో పనిచేవుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు సముద్రవేణి తెలిపారు.

కొడాలి నాని నీ పిచ్చివాగుడు మానుకో : రావి

విశాలాంధ్ర-గుడివాడ : కోడాలి నాని నీ పిచ్చి వాగుడు మానుకోకపోతే నీ పతనం తప్పదని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు హెచ్చారించారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రావి మాట్లాడుతూ చంద్రబాబుపై నమోదు చేసిన కేసులో ఎటువంటి ఆధారాలు లేవు అందుకే కేసు తీసివేయాలని పోరాడుతున్నాం. ఆరు నెలల మాత్రమే నీకు టైం ఉందని, ఆ తరువాత ఎక్కడికి పారిపోతారో ప్లేస్ ముందే రిజర్వ్ చేసుకోవలని హితవుపలికారు. ఈ సమావేశంలో సర్పంచ్ కాకరాల సురేష్, పట్టణ, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, నాయకలు మజ్జాడ నాగరాజు, వసంతవాడ దుర్గరావు, పొట్లూరి కృష్ణారావు, పట్టాపు చిన్నా, దారపురెడ్డి మనేశ్వరరావు,యార్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మీ, అర్నేపల్లి పాండు, కంచర్ల సుధాకర్, సింగవరపు ప్రభాకార్, తదితరులు పాల్గొన్నారు.

ఏసీ బహూకరణ

విశాలాంధ్ర-చల్లపల్లి : మహిమాన్విత పుణ్యక్షేత్రం చల్లపల్లి మండలం నడకుదురు శ్రీపృధ్వీశ్వరస్వామి వారి ఆలయానికి భక్తులు ఏసీ ని బహూకరించారు. పాతనడకుదురు గ్రామానికి చెందిన కళ్లేపల్లి వెంకటేష్ విదేశీ ఉద్యోగం రావాలని కోరుతూ శ్రీపృధ్వీశ్వరస్వామిని మొక్కుకుని ముడుపు కట్టుకున్నాడు. ఇటీవల వెంటకేష్కు మెక్సికోలో ఉద్యోగం రావటంతో తల్లిదండ్రులు కళ్లేపల్లి వెంకటేశ్వరరావు.. లక్ష్మి దంపతులు రూ.50వేల వ్యయంతో ఏసీని అందచేశారు. కుమారుని జీతం డబ్బుతో ఏసీని కొనుగోలు చేసి సర్పంచ్ గోర్తి సురేష్ బాబు చేతులమీదుగా ఆలయ అర్చకులు పృధ్వికి అందచేశారు. దాతలను ఆలయ ఈవో యార్లగడ్డ శ్రీనివాసు అభినందించారు.

సమస్య పరిష్కారమే లక్ష్యంగా
జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర-గుడివాడ : ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారంతో పాటు వారిలో సంతృప్తి స్థాయి పెంపొందించేందుకు ప్రభుత్వం జగనన్నకు చెబుదాం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. బుధవారం నందివాడ మండలంలోని కొండపల్లి కన్వెన్షన్‌లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కొరకు ప్రజలు కలెక్టరేట్ వరకు రాకుండా మండలంలోనే అధికారులతో కలిసి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు. జిల్లాలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఇప్పటివరకు ఉంగుటూరు, కోడూరు, మొవ్వ మండలాల్లో జెకెసి నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలు, ఇదివరకు పెండింగ్లో ఉన్నవి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి, అర్జీదారులతో మాట్లాడలన్నారు. నేడు నిర్వహించిన కార్యక్రమంలో 33 అర్జీలు అందాయని, మండల పరిధిలో భూ సమస్యలపై ఎక్కువగా అర్జీలు అందాయన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ స్థానిక జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఉపాధి హామీ పథకం కింద 12 అడుగుల విస్తీర్ణంలో వర్షపు నీటి సంరక్షణ నిర్మాణం పనులు ప్రారంభించారు. అనంతరంఉచిత వైద్య శిబిరం, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సంపూర్ణ పోషణ మాసోత్సవ శిబిరం, డిఆర్డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డ్వాక్రా ఉత్పత్తుల శిబిరాలను సదర్శించారు ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ వెంకటరమణ, ఆర్డీవో పద్మావతి, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, డి ఆర్ డి ఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి.గీతాబాయి, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, డీఎస్ఓ పార్వతి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి షాహిద్ బాబు, డిటిడబ్లుఓ ఫణి దూర్జటి, జిల్లా పరిశ్రమల అధికారి కె.వెంకట్రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ రైటర్ల రిలేదీక్షలు

విశాలాంధ్ర-చల్లపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 విధానం దస్తావేజు లేఖరుల మనుగడను దెబ్బతీసే విధంగా ఉందని డాక్యుమెంట్ రైటర్ల సంఘం జిల్లా నాయకులు కస్తూరి ప్రసాద్ అన్నారు. చల్లపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట మంగళవారం దస్తావేజు లేఖరులు పెన్ డౌన్ చేస్తూ రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ప్రభుత్వం తెచ్చిన నూతన విధానానికి నిరసనగా అక్టోబరు 5వ తేదీ వరకు పెన్ డౌన్ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కామరాజుగడ్డ మోహన్, వల్లమూడి రాజశేఖర్, తోట రాజశేఖర్, సాయి, నాగేశ్వర రావు, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని అవనిగడ్డ రైటర్ల సంఘం ప్రతినిధులు రేపల్లె రామకృష్ణ, పెదపల్లి భగత్, పోతకమూరి శ్రీనివాసు, సురేష్, పాండు రంగారావు, కిషోర్ తదితరులు సందర్శించి మద్దతు పలికారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని సొసైటీల కార్యదర్శులు దీక్షకు సంఘీభావం తెలిపారు. సొసైటీ కార్యదర్శులు తోట కృష్ణారావు, ఎస్ఎస్. చక్రపాణి, రాజులపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్య సురక్షకు పగడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఈ నెల 30 తేదీ నుండి ప్రారంభమవుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సమన్వయంతో పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 30వ తేదీ నుండి నెలరోజులపాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్త కార్యక్రమం అయినందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు డిఎం హెచ్ ఓ నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ జిల్లా అధికారులను, ఆర్డిఓ లను సమన్వయపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు. ముఖ్యంగా స్థలం సరిపోలేదన్న సమస్య లేకుండా విశాలంగా ఉండే భవనాలను ఎంచుకోవాలన్నారు. ప్రజలు వేచి ఉండేందుకు వీలుగా భవనంలో గాని లేదా నీడనిచ్చే షామియానా గాని ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల కోసం ఒక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి అందులో ఏఎన్ఎం, ఆశ వర్కర్లను నియమించి సరైన మార్గ నిర్దేశం చేయాలన్నారు. ప్రజలు తమ పేర్లను, ఆరోగ్య పరిస్థితులను నమోదు చేసుకునేందుకు వీలుగా అంతర్జాలం తో కూడిన ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. సాధారణ వైద్యులు, ప్రత్యేకతలు కలిగిన వైద్యులతో కూడిన రెండు బృందాలకు ప్రత్యేక గదులు కేటాయించాలన్నారు. ఒకసారి పోలింగ్ కేంద్రాల జాబితా పరిశీలించి వాస్తవ స్థితిగతుల నివేదికను పంపాలన్నారు. ఇకపై రెవెన్యూ డివిజన్ అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహిస్తామన్నారు. అంతకు ముందుగా ఒక్కో డివిజన్లో పెండింగ్ లో ఉన్న వివిధ రెవెన్యూ అంశాలను వారికి తెలియజేసి నివేదికలు కోరడం జరుగుతుందని, 10 రోజుల సమయం ఇచ్చిన తర్వాత వారితో సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. డివిజన్లో భూకబ్జాలు, అక్రమ మైనింగ్ వంటివి జరగకుండా పర్యవేక్షణ, నియంత్రణ బాధ్యత ఆర్డీవోలదేనని స్పష్టం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్లో సంయుక్త కలెక్టర్ అపరాజిత సింగ్, డి ఆర్ ఓ పి వెంకటరమణ, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, వైద్యాధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

విజయవాడ రైల్వేస్టేషన్‌కు
'బెస్ట్ టూరిస్ట్ ఫ్రెండ్లీ స్టేషన్ అవార్డు'

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ రైల్వేస్టేషన్‌కు మరో అరుదైన గౌరవం లభించింది.వరల్డ్ టూరిజం డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన రాష్ట్ర వార్షిక టూరిజం ఎక్సలెన్స్ అవార్డ్స్‌లో విజయవాడ రైల్వేస్టేషన్ "బెస్ట్ టూరిస్ట్ ఫ్రెండ్లీ స్టేషన్" అవార్డును గెలుచుకుంది.బుధవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ నిర్వహించిన వేడుకల్లో విజయవాడ రైల్వేస్టేషన్ అధికారులు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక-యువజన అభివృద్ధి శాఖ మంత్రి ఆర్.కె. రోజా చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ నిర్దేశించిన మొత్తం 9 పారామీటర్‌లు/ప్రమాణాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు విజయవాడ రైల్వే స్టేషన్‌కు ఉత్తమ పర్యాటక స్నేహపూర్వక స్టేషన్ అవార్డు లభించింది. రైల్వే స్టేషన్‌కు ఇది గర్వకారణమని, పర్యాటకులకు అనుకూలమైన మౌలిక సదుపాయాలు, యాక్సెస్ సౌలభ్యం,నిర్వహణకు ఇది నిదర్శనమని కొనియాడారు.విజయవాడ రైల్వే స్టేషన్ దేశంలోని ప్రతి మూలను కలుపుతున్న అతి ప్రధాన జంక్షన్ పెరుగుతున్న ప్రయాణీకుల ఆకాంక్షలు,డిమాండ్‌లకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు మరింతగా పెంచటానికి కృషి చేస్తున్నామన్నారు.ఉత్తమ టూరిస్ట్ ఫ్రెండ్లీ స్టేషన్ అవార్డు పొందడంలో కీలకపాత్ర పోషించిన ఇంధన పొదుపు,వ్యర్థ పదార్థాల నిర్వహణ వ్యవస్థలు, దివ్యాంగుల సౌకర్యాలు, ఉన్నత స్థాయి ప్రయాణీకుల సౌకర్యాలను కల్పించిందన్నారు.

సీపీఎస్ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం: డీటీఎఫ్

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతిపాదించిన జిపిఎస్ బిల్లును శాసనసభ ఆమోదించిన తర్వాత ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రభుత్వం జిపిఎస్ అమలు విషయాన్ని పునః పరిశీలించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే నరహరి, ప్రధాన కార్యదర్శి ఎన్వి రమణయ్య కోరారు. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీనే నెరవేర్చాలంటూ ఇంతవరకు ప్రభుత్వానికి గుర్తు చేయటానికి పలు సందర్భాలలో సంఘాలు పోరాట కార్యక్రమాలు నిర్వహించాయని ప్రభుత్వం పాత పెన్షన్ ఇవ్వకపోగా, కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం సోషనీయమని డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వరుణ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పంటలన్నింటికి ఈ- నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండలంలో రైతులందరూ తమ పంటలన్నింటికి ఈ నెలాఖరులోగా ఈ-నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారి ఎస్.గణేష్ రెడ్డి తెలిపారు.బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు భరోసా కేంద్రాల్లో వరి,చెఱకు , ఉద్యాన పంటలు కి ఈ-నమోదు కు ఈనెల చివరికి పూర్తి చెయ్యాలని తెలిపారు.అలా చేసిన పంటలకు మాత్రమే ధాన్యం కొనుగోలు ఉద్యాన పంటలు భీమా,సున్నా వడ్డీ,రైతు భరోసా మొదలైన ప్రభుత్వ పథకాల కు అర్హులని ఈ ప్రక్రియ ఆయా రైతు భరోసా కేంద్రాల్లో ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు అన్ని రోజుల్లోనూ అధికారులు అందుబాటులో ఉంటారని గణేష్ రెడ్డి తెలిపారు.

'మేము సైతం' రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-గుడివాడ : మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు అధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరహారదీక్షలు బుధవారం 15వ రోజులకు చేరాయి. స్థానిక టిడిపి కార్యాలయంలో నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో 15వ రోజు రిలే నిరహారదీక్షలు చేస్తున్న నాయకులకు డా॥ మన్నెం భావానీశంకర్, గ్రంథలయ మాజీ చైర్మన్ గోపిచంద్, పట్టణా, రూరల్ నందివాడ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావులు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన కడిగిన ముత్యంలా తిరిగి వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షులు గోవాడ శివా, నాయకులు కాకరాల సురేష్, షయ్యద్ జబీన్, సింగవరపు ప్రభాకరరావు, యార్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మీ, షేక్ జానీషరీఫ్, పొలాసి మామహేశ్వరరావు, దారపురెడ్డి మణేశ్వరరావు, కంచర్ల సుధాకర్, పులవర్తి దేవిడ్, వసంతవాడ దుర్గారావు, పొట్లూరు కృష్ణారావు, అడుసుమిల్లి శ్రీనివాసరావు, మాదాల సురేష్, కట్టా రవీంద్ర, నల్లూరి రామకృష్ణ, దాసరి భాను, తదితరులు పాల్గొన్నారు

నియంత పాలన వ్యవహరిస్తున్న జగన్ సర్కార్ : కాగిత

విశాలాంధ్ర-పెడన : ఈ రాష్ట్రంలో జగన్ సర్కార్ నియంత పాలనలా వ్యవహరిస్తున్నారని పెడన నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత.కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు పెడన పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా రిలే నిరాహార దీక్షలు 17వ రోజుకు చేరుకున్నాయి. ఈ రిలే దీక్ష కి నందమూరి కళ్యాణ చక్రవర్తి కుమారుడు నందమూరి యశ్వంత్ రిలే దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మా నాయకుడు చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా వస్తారని, న్యాయం కోసం పనిచేసే నాయకుడు చంద్రబాబు నాయుడు అని కాగితా అన్నారు. పార్టీ పరిశీలకుడు సాధన బోయిన ఏడుకొండలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు అన్యాయమని ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పతనానికి నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శలపాటి వీరప్రసాద్, పోతన లక్ష్మీ నరసింహ స్వామి, కూనప రెడ్డి వీరబాబు, ఒడుగు తులసిరావు,యర్రా. నాగరాజు(రాజా)సీరం ప్రసాద్, కాస గాని శ్రీనివాసరావు, ఆకునూరి రతనం, నెక్కంటి భాస్కర్ రావు, పరణం సూరిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బాబు కోసం మేము సంతకాల సేకరణ

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ బస్టాండ్ సెంటర్లో టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు ఆధ్వర్యంలో బాబు కోసం మేము సైతం కార్యక్రమంలో భాగంగా వందల సంఖ్యలో సంతకాల సేకరణ చేసినట్లు ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కూచిపూడి సుబ్బయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వలంటీర్లకు నియామక పత్రాలు

విశాలాంధ్ర-పెడన: పెడన పురపాలక సంఘంలో ఐదుగురు టలంటీర్లకు పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి మహేంద్ర, మరియు 21 వ వార్డు కౌన్సిలర్ పిచ్చుక సతీష్ బాబు, సచివాలయం కన్వీనర్ కోడూరి శ్రీనివాసరావు, సిరిగిరి విజయరాజు, బైలపాటి చిన్నారావు, నాలుగవ వార్డ్ ఇంచార్జ్ హుమయున్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-గన్నవరం : గ్రామ ప్రజలు సీజనల్ వ్యాధులపై అవగాహన ఉండాలని డ్రా కె సునీత అన్నారు. గూడవల్లి పంచాయితీ కార్యాలయంలో బుధవారం ఆయుష్మాన్ భవన్ ఉచిత క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీత 100 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్ స్వాతి, ఈఓ మస్తాన్‌రావు పాల్గొన్నారు.

ప్రధాన రహదారిపై మద్యం విక్రయాలు నిలిపివేయాలి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలంలోని పుత్రేల గ్రామంలో గ్రామ ప్రధాన రహదారి, దేవాలయాల సమీపంలో ప్రభుత్వ మద్యం దుకాణాన్ని నిలిపివేయాలని కోరుతూ పలువురు గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తెలుగుయువత నాయకుడు నాని మాట్లాడుతూ, ఈ సమస్య పరిష్కారానికి గతంలో కొందరు గ్రామస్తులు స్పందన కార్యక్రమంలో అర్జీ సమర్పించారన్నారు. సమస్య పరిష్కారమైనట్లు కాగితాలు తీసుకొచ్చి, సంతకాలు చేయమంటూ వారిపై ఒత్తిడి చేసినట్లు ఆరోపణలు రావటంతోపాటు, సమస్య పరిష్కారానికి నోచుకోలేదని పేర్కొన్నారు. గ్రామస్తులు నిత్యం రాకపోకలు సాగించే ప్రధాన రహదారి వెంట, అదీ దేవాలయాలకు సమీపంలో ఇలా దుకాణం ఏర్పాటు చేయడాన్ని ఖండిస్తూ మరోమారు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు వివరించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు

విశాలాంధ్ర-ఘంటసాల: ఈనెల గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం లో సాఫ్ట్బాల్, బేస్బాల్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో మహాత్మా గాంధీ జిల్లా పరిషత్ హై స్కూల్ ఘంటసాల కు చెందిన 7గురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు శ్రీరంగవల్లి తెలిపారు. వారిలో అండర్ 17 బాలికల విభాగం సాఫ్ట్ బాల్ లో కే. పింకీ, డి. సాయి సిరి చందన పోటీలోనూ, అలాగే అండర్ 17 బాలికల విభాగంలో బేస్బాల్లో కే. స్మైలీ గుంటూరులో జరిగే బేస్బాల్ పోటీలోనూ, అలాగే అండర్ 14 బాలికల విభాగంలో వి. సురేఖ, జి మౌనిక గుంటూరులో జరిగే బేస్బాల్ పోటీల్లోనూ 14 బాలికల బేస్బాల్ విభాగంలో డి. అఖిల, బి. హర్షిత నంద్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలోను పాల్గొంటారని ప్రధానోపాధ్యాయులు శ్రీ రంగవల్లి తెలిపారు. విద్యార్థులకు కోచింగ్ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు వి. వి. పిచ్చేశ్వరరావుకు ప్రధానోపాధ్యాయులు, విద్యా కుటుంబం అభినందనలు తెలిపారు.

ఆహ్లాదకరంగా అంబేద్కర్ పార్క్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కన్నుల విందు చేసే పచ్చని మైదానం, ఆకట్టుకునే చెట్లు, పలు రకాల ఆటల సందడి, ఓపెన్ జిమ్, ఆధునిక హంగులతో ప్రజలకు అనందం, ఆహ్లాదాన్ని పంచు తుందని రాష్ట్ర పురపాలక శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. రూ.3కోట్లు 14వ ఆర్థిక సంఘం, మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్‌తో ఆదునీకరించిన విజయవాడ కృష్ణలంక జాతీయ రహదారి పక్కన ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పార్కును మంత్రి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరంలో కళ కళలాడుతున్న పార్కులు నగర ప్రజలకు ఆహ్లాదం పంచుతూ మానసిక ప్రశాంతతకు చక్కటి ఆరోగ్యాన్ని అందిస్తున్నాయి. కాలుష్య రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలని, పట్టణీకరణ అంటే సమస్య కాదని, అద్భుతమైన అవకాశమని విజయవాడని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని పచ్చదనానికి ప్రాధాన్యతనివ్వాలన్నారు. విజయవాడ కార్పొరేషన్ పరిధిలో సుమారు 150పైగా పార్కులు ఉన్నాయని, పార్కులు అన్నింటినీ, పచ్చని మొక్కలు, ఆకట్టుకొనే బొమ్మలు ప్రజల అభిరుచికి అనుగుణంగా అభివృద్ధి చేశారని, నగరంలో పరిశుభ్రత పర్యావరణం, పచ్చదనం, జ్యూడియషన్ ఫ్రీ వాతావరణంతో పాటు స్వచ్ఛ సర్వేక్షన్ నినాదంతో క్లీన్ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని చెప్పారు. పార్కులో వాకింగ్ ప్రియులకు పచ్చ గడ్డితో ట్రాక్స్, పిల్లలు ఆడుకోవడానికి వివిధ వస్తువులు, మెట్లతో ఏర్పాటు చేసిన ఏనుగు బొమ్మ, గోడపై వినూత్న చిత్రాల పొందు పర్చటం ఆకర్షణీయంగా ఉందన్నారు. పార్కులో నూతన హంగులతో మరుగు దొడ్లు, పార్కు చుట్టూ 16 రకాల అందమైన గ్రీనరీ, అంబేద్కర్ పార్కు నుంచి రాఘవయ్య పార్కుకు వెళ్ళేందుకు రోప్ వంతెన ప్రవేశద్వారం వద్ద వివిధ రూపాల్లో కళాకృతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమలో వైసీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్, నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగర డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ నరసకుమారి, స్థానిక 22 డివిజన్ కార్పొరేటర్ కొండారెడ్డి, వీఎంసీ అదనపు కమీషనర్ కేవీ.సత్యవతి, వీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమం లేదు....పన్ను భారాలే

విశాలాంధ్ర-విజయవాడ : రాష్ట్రంలోని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రజలపై మోయలేని భారాలు వేస్తుందని సీపీఐ విజయవాడ నగర్ కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్న విద్యుత్ చార్జీల అక్రమ పెంపుదలను వ్యతిరేకిస్తూ, ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ పది వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించారు. అందులో భాగంగా విజయవాడ లెనిన్ సెంటర్‌లో బుధవారం జరిగిన ధర్నాకు సీపీఐ నుంచి అధ్యక్షత వహించిన కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రం గ్యాస్, పెట్రల్, డీజిల్ ధరలు పెంచితే రాష్ట్రం విద్యుత్ చార్జీలు, ఇంటి పన్ను, చెత్త పన్నులు విధిస్తూ ప్రజల నడ్డివిరుస్తున్నారని విమర్శించారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. గతంలో టీడీపీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు తీసుకువస్తే ఆనాటి ప్రతిపక్ష నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వ్యతిరేకించారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయన తనయుడు విద్యుత్ సంస్కరణలను వేగంగా అమలు చేయటానికి చూస్తున్నాడన్నారు. రానున్న రోజుల్లో విద్యుత్ చార్జీల పెంపుదలను నిరసిస్తూ పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సీపీఎం నుంచి అధ్యక్షత వహించిన దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ రెండుమూడు వేలల్లో వచ్చే స్మార్ట్ మీటర్లను 32 వేల రూపాయలు కొనుగోలు చేయటంలో ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు. గతంలో వెయ్యి కోట్ల భారాన్ని మోపిన ప్రభుత్వాన్ని దాదాపు 12ఏళ్లు వనవాసానికి పంపారని, ఇప్పుడు వైఎస్ జగన్‌మోహన్‌డ్డి ప్రభుత్వాన్ని 24ఏళ్లు పాటు రాజకీయాల్లో లేకుండా చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప, కేవీ భాస్కరరావు, తాడి పైడియ్య, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు డీవీ రమణ బాబు, కొట్టు రమణారావు, అప్పురబోతు రాము, తూనం వీరయ్య, ఈమని దాము, కొడాలి ఆనందరావు, దోనేపూడి సూరిబాబు, లింగాబత్తుల శివకుమార్, దుగ్గిరాల సీతారావమ్మ, సీపీఎం కె.శ్రీదేవి, బి.రమణరావు, సత్యబాబు, సీపీఐ(ఎంఎల్) ఎం.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు : సీపీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈనెల 29వతేదీన విజయవాడ విద్యాధరపురం ఆర్.టి.సి.డిపో సమీపంలో గల మినీ స్టేడియం నందు రాష్ట్ర ప్రభుత్వం ఐదవ విడత వై.ఎస్.ఆర్. వాహన మిత్ర స్కీం విడుదల కార్యక్రమమును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమమునకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిదిగా హాజరకానున్నారు. ఈ సందర్భంగా బుధవారం నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా, పోలీస్ అధికారులు మినీ స్టేడియం స్థలమును పర్యవేక్షించి సభా ప్రదేశం, పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్న కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను, పార్కింగ్ ప్రదేశాలు మొదలగు వివరాలను తెలుసుకున్నారు. ప్రముఖులకు, ప్రజలకు ట్రాఫిక్ పరంగా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు, బందోబస్తు ఏర్పాట్లలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ కమీషనర్ మనిష్ కుమార్ సిన్హా, డి.సి.పి. విశాల్ గున్ని, డి.సి.పి. అజిత వేజెండ్ల, ట్రాఫిక్ ఏ.డి.సి.పి. డి.ప్రసాద్, పశ్చిమ ఏ.సి.పి.డాక్టర్ .కె.హనుమంత రావు, ట్రాఫిక్ ఏ.సి.పి. రామచంద్రరావు, ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిర్మయికి సన్మానం

విశాలాంధ్ర-గంపలగూడెం : గ్రంథాలయములో వేసవివిజ్ఞాన శిబిరం సక్రమంగా నిర్వహించి ఎంతోమంది విద్యార్థులకు ఉపయోగపడ్డారని విశ్రాంత ఎంఈఓ.వి. శేషి రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన గ్రంథాలయ అధికారిణి వి. జ్యోతిర్మయి బదిలీ సందర్భంగా సాయిబాబా సేవా కమిటీఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రసంగించారు. సాయిబాబా సేవా కమిటీ సభ్యులు, పలువురు గ్రామ ప్రముఖులు బదిలీ అయిన గ్రంథాలయ అధికారిణి వి. జ్యోతిర్మయి, కొత్తగా వచ్చిన గ్రంథాలయ అధికారిణి ఎ. శ్రీలతకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏవి. నరసింహారావు, రాజవరం మాజీ సర్పంచి ఎ.వెంకటయ్య, రాజవరం మాజీ సహకార సంఘ అధ్యక్షులు బి. వెంకట నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

మిరప రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి: ఉద్యాన అధికారి నీలిమ

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలోని చౌటపల్లి, కొనతాలపల్లి గ్రామాలలో మండల ఉద్యాన అధికారి & నీలిమ మిరప తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న తోటలలో జెమినీ వైరస్ ఎక్కువగా ఉందని వైరస్ తీవ్రంగా ఉన్న మిర్చి తోటల రైతులు వైరస్ సోకిన పంటను తీసి మరల అదే తోటలలో మిర్చి పంటను వేస్తున్నారు,అలా మిర్చి ని వేసే రైతులు దుక్కిలో ఎకరాకు ఒక క్వింటా చొప్పున వేప పిండిని వేసిన తరువాత నారును ఇమిడా క్లోప్రిడ్ ఒక లీటరు నీటికి 2 మిల్లీలీటరు లేదా వేప నూనె 10000 పి పి ఎం ను ఒక లీటరు నీటికి 2 మిల్లి లీటరు మోతాదులో ముంచి నాటుకోవాలని తెలిపారు.

రూ.50కోట్లతో రహదారి భద్రతా నిధి



విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: రాష్ట్రంలో రహదారి భద్రత కోసం రూ.50 కోట్ల రివాల్వింగ్ ఫండ్ నిధులతో ప్రత్యేక భద్రతా నిధిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్ రెడ్డి వెల్లడించారు. బుధవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో రహదారి భద్రత,రహదారి భద్రత డ్రాఫ్ట్ ఆడిట్ నివేదిక అంశాలపై ఆయన అధికారులతో సమీక్షించారు. సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో రోజు రోజుకు పెరుగుతున్న రహదారి ప్రమాదాల వల్ల ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోడం లేదా, తీవ్రంగా గాయపడడం వల్ల ఆయా కుటుంబాలు రోడ్డున పడి చాలా ఇబ్బందులకు గురవుతున్నాయని అన్నారు. రహదారి భద్రతకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనుందని ఆయన స్పష్టం చేశారు.ఇందుకు సంబంధించి ప్రత్యేకంగా రూ. 50 కోట్ల రివాల్వింగ్ ఫండ్ తో ప్రత్యేకంగా రహదారి భద్రతానిధిని ఏర్పాటు చేయనున్నట్టు పునరుద్ఘాటించారు. కొత్తగా చేపట్టే వివిధ రహదారుల ప్రాజెక్టు అంచనాల్లో రెండు శాతం నిధులు రహదారి భద్రతా నిధికి జమయ్యేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్టు స్పష్టం చేశారు. మానవ తప్పిదం లేదా మానవ నిర్లక్ష్యంతో జరిగే ప్రమాదాలను పూర్తిగా నివారించేలా పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాల్సి ఉందని సిఎస్ జవహర్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ఇందుకు గాను వివిధ జాతీయ,రాష్ట్ర ఇతర ముఖ్యమైన రహదారులపై గల జంక్షన్లను మెరుగుపర్చడంతో పాటు బ్లాక్ స్పాట్లను తక్షణం సరిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్అండ్ బీ, జాతీయ రహదారుల విభాగాల అధికారులను ఆయన ఆదేశించారు. వాహనాల అధిక వేగ నియంత్రణకు స్పీడ్ గన్స్ ను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ అవకాశాలున్న ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీఎస్ ఆదేశించారు.హెల్మెట్ ధరించడం,సీట్లు బెల్టు వినియోగ ఆవశ్యకతపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించాలని పోలీస్,రవాణా తదితర శాఖల అధికారులను ఆదేశించారు.

పౌష్టికాహారంతోనే 100 శాతం ఆరోగ్యం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పౌష్టికాహారంతోనే 100 శాతం ఆరోగ్యం సాధ్యమని ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు జీ.సీతారాం అన్నారు. జాతీయ పౌష్టికాహార మాసోత్సవాలను పురస్కరించుకుని బుధవారం గుణదలలోని బిషప్ గ్రాస్సి హైస్కూల్‌లో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన స్టాళ్ల ప్రారంభోత్సవానికి సీతారాం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకు కూరలను పిల్లలకు అధిక శాతంలో అందించడంతో కాల్షియం, కెరోటిన్, రిబోఫ్లోవిన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్లు పుష్కలంగా లభిస్తాయన్న విషయాన్ని పిల్లలకు, తల్లిదండ్రులకు, అంగన్వాడీ సిబ్బంది, అధికారులు అవగాహన కల్పిచాలన్నారు. పౌష్టికాహారం వల్ల వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లు నిర్మూలనతో పాటు వయస్సుకు తగ్గ ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తోడ్పాటునందిస్తుందన్న బలమైన వాదనతో కూడిన ప్రచారాన్ని సమాజానికి అందించాలన్నారు. రాష్ట్రంలో పిల్లలు పౌష్టికాహార లోపంతో మరణాలు సంభవిస్తే రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ తనదైన శైలిలో స్పందించడమే కాకుండా సంభందిత అధికారులు, సిబ్బంది, వివిధ వ్యవస్థలపై చర్యలకు ఉపక్రమించేందుకు కూడా వెనుకాడమని హెచ్చరించారు. ఐసీడీఎస్ పీడీ జీ.ఉమాదేవి మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన పండ్లు, పప్పు దినుసులు, కంద మూలాలు, తృణ ధాన్యాలను నిత్యం ఆహారంగా తీసుకోవడంతో పాటు చిన్నారులు వైద్యుల పర్యవేక్షణలో వారి సూచనలు సలహాలతో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు దిశగా అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు. అంగన్వాడీ సహాయకులు నుండి ఉన్నతాధికారుల వరకు పౌష్టికాహార లోపాలపై వివిధ స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రాఫ్ట్ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్ పీ.ఫ్రాన్సిస్ తంబి, బీబీఏ రాష్ట్ర కన్వీనర్ జీ.తిరుపతిరావు, సీడీపీవో నాగమణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి జాన్సన్, పాల్గొన్నారు.

జగన్‌రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరింది : సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ : నందిగామ పట్టణం రైతుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, వెంటనే నారా చంద్రబాబునాయుడుని విడుదల చేయాలని 'బాబు కోసం మేము సైతం' అంటూ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 15వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న, వీరులపాడు మండలం కొణతాలపల్లి, దాచవరం, చందర్లపాడు మండలం ఏటూరు ,చింతలపాడు గ్రామాల తెలుగుదేశం పార్టీ నేతలకు జనసేన నేతలు, స్థానిక తెదేపా నేతలతో కలిసి దండలను వేసి దీక్షను సౌమ్య ప్రారంభించారు. చంద్రబాబునాయుడు ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

దీక్ష శిబిరంలో సోబాయిగుడెం, శనగపాడు కార్యకర్తలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు మరియు అరెస్టును నిరసిస్తూ జగ్గయ్యపేట పట్టణంలో 19 రోజులుగా జరుగుతున్న దీక్ష శిబిరంలో బుధవారం పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు మండలం సుబ్బాయిగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, జిల్లా తెలుగుయువత మాజీ అధ్యక్షులు వెల్ది శ్రీనివాస్‌రావు, ఆధ్వర్యంలో సుబ్బాయిగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, శనగపాడు సర్పంచ్ కేసర సైదులు,ఆధ్వర్యంలో శనగపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,నిరాహార దీక్షలో కూర్చున్నారు. వీరికి మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం.సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్న వారికి కండువాలు కప్పి దీక్షను ప్రారంభించారు. ఈ దీక్షలో కూర్చున్న వారికి తెలుగుదేశం పార్టీ నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి,మేక వెంకటేశ్వర్లు, చింతల సీతారామయ్య,కట్టా వెంకట నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఎయిడ్స్ మహమ్మారి పట్ల ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సోసైటీ ఆధ్వర్యంలో బుధవారం నగరంలో 5కె, 3కె యూత్ ఫెస్ట్ మారథన్ రన్ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో కళాశాల విద్యార్థులు ఈ రన్‌లో పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మీసాల రాజారావు వంతెన సర్కిల్ వద్ద బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, ప్రస్తుత రోజుల్లో ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు అత్యాధునిక వైద్యం, మందులు అందుబాటులో ఉన్నాయని, వ్యాది భారన పడిన వారు కూడా ఆరోగ్యంగా జీవిస్తున్నారన్నారు. కళాశాలల స్థాయిలో విద్యార్థులు అనుసరించాల్సిన జీవన శైలి, పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన, వ్యాస రచన, వకృత్వ పోటీలు నిర్వహించి చైతన్య పరచాలన్నారు. 17 నుండి 25 సంవత్సరాల యువత ఎయిడ్స్ వ్యాధి బారిన పడుతుండటం దురదృష్టకరమని, జిల్లా యంత్రాంగం ఎయిడ్స్ నియంత్రణకు ప్రజల్లో సామాజిక చైతన్యం తీసుకువచ్చేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాలుర 5కె రన్ మీసాల రాజారావు వంతెన సిగ్నల్ పాయింట్ వద్ద ప్రారంభమై గులాబీ తోట జంక్షన్ మీదగా తిరిగి మీసాల రాజారావు బ్రిడ్జ్ వద్దకు, బాలికల 3కె రన్ మీసాల రాజారావు బ్రిడ్జ్ సిగ్నల్ పాయింట్ నుండి ప్రారంభమై మధురానగర్ జంక్షన్ మీదుగా తిరిగి ప్రారంభించిన చోటుకు చేరుకుంది. 5కె, 3కె రన్‌లో విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్‌వో డా.ఎం.సుహాసిని, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ కంట్రోలింగ్ ఆఫీసర్ డా.జీ.ఉషారాణి, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ఫిజికల్ డైరెక్టర్ యుగంధర్, జిల్లా స్పోర్ట్స్ చీఫ్ కోచ్ అజీజ్, ఎయిడ్స్ ప్రోగ్రాం జిల్లా మేనేజర్ పీ.కిరణ్, సూపర్‌వైజర్ ప్రశాంతి పాల్గొన్నారు.

సీపీఐ నాయకురాలు సూల్తాని మృతి

విశాలాంధ్ర-విజయవాడ : సీపీఐ 45వ డివిజన్ సభ్యులు రావూరి సుల్తాని (70) బుధవారం జోజినగర్‌లోని తన ఇంటిలో మృతి చెందారు. కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో ఉన్నారు. ఆమె భర్త రావూరి రాజు కూడా పార్టీ సభ్యులుగా పార్టీ నిర్వహించే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. సుల్తాని మరణ వార్త తెలియగానే సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు సుల్తాని ఇంటికి వెళ్లి ఆమె మృతదేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పార్టీకి ఆమె కుటుంబం అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సూల్తానికి శ్రద్ధాంజలి ఘటించిన వారిలో సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదారల దుర్గాంబ, డివిజన్ పార్టీ సహాయ కార్యదర్శి ఎర్రసాని జోసెఫ్, స్థానిక పార్టీ నాయకులు కొత్తపల్లి పిచ్చయ్య, గోమతోటి రాంబాబు, రత్తమ్మ తదితరులు ఉన్నారు.

పర్యాటక రంగంపై ఆసక్తి పెంచుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : విద్యార్థి దశ నుండే పర్యాటక రంగంపై ఆసక్తి పెంపొందించేందుకు యువ టూరిజం క్లబ్‌లు దోహదపడుతున్నాయని జిల్లా పర్యాటక శాఖాధికారి ఆర్. అరుణ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా బుధవారం మినిస్ట్రీ ఆఫ్ టూరిజం, జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో శ్రీదుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం వద్ద జిల్లా పర్యాటక శాఖ అధికారి ఆర్.అరుణ, మినిస్ట్రీ ఆఫ్ టూరిజం అధికారులు భవిష్యత్ తరాలకు స్థానిక సంస్కృతి వారసత్వాన్ని పరిరక్షించి గౌరవిస్తానని, వన్య ప్రాణుల సంరక్షణకు దోహదపడతానని, సింగిల్ యూజ్ ప్లాస్టింగ్ వాడకాన్ని తగ్గిస్తానని జిల్లాకు చెందిన యువ టూరిజం క్లబ్స్ విద్యార్థులతో ట్రావెల్ ఫర్ లైఫ్ సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అమరావతి బోర్న్ క్లబ్ అధ్యక్షులు తరుణ్, మినిస్ట్రీ ఆఫ్ టూరిజం అధికారులు చేతన్, రవి, నలంద, భారతి విద్య నికేతన్, సెయింట్ మాథ్యూస్ పబ్లిక్ స్కూల్, మేరీస్‌స్టెల్లా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ శివరామకృష్ణారావు మృతి

విశాలాంధ్ర-విజయవాడ

లబ్బీపేట: విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామానికి చెందిన బహుముఖ ప్రజ్ఞాశీలి తాడేపల్లి శివరామకృష్ణారావు (67) బుధవారం ఉదయం మృతి చెందారు. కొద్దికాలంగా అనారోగ్యంతో బీపీ, షుగర్, లంగ్స్ సంబంధించిన వ్యాధులతో బాధపడుతూ తెలంగాణా రాష్ట్రం వరంగల్ పట్టణంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఉదయం, వార్త, సాక్షి, ఆంధ్రప్రభ, విశాలాంధ్రలతో వివిధ దినపత్రికల్లో సీనియర్ ఉపసంపాదకుడుగా మంచిపేరు ప్రఖ్యాతలు గడించారు. విద్యార్థిదశ నుంచే రామకృష్ణ రచనలు కవితలు, పత్రికా సీరియల్స్, నవలలు, కథలు, కథానికలు పలు దిన, మాసపత్రికల్లో ప్రచురితం అయ్యాయి. సుమారు అయిదు దశబ్దాలు పత్రికారంగంతో పాటు పలు పుస్తక రచనలు చేశారు. పలు అకాడమీలకు సంబంధించి జాతీయ నాయకులు జీవితాలపై రాసిన రచనలు ప్రముఖల ప్రశంసలు అందుకొన్నాయి. వ్యక్తిత్వ వికాసం, గాంధేయం అన్న సుదీర్ఘ రచనలు దేశస్థాయిలో శివరామకృష్ణకు పేరు తెచ్చిపెట్టింది. సంస్కృతి, సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, వ్యాసాలతో పాటు సామాజిక ధృక్పధంతో తాడేపల్లి చేసిన కవితలు యువతను ఆకర్షించాయి. ప్రధానంగా విజయవాడ, హైదరాబాద్, తిరుపతి కేంద్రాలలో ఉపసంపాదుకడుగా పేరు ప్రఖ్యాతలు గడించారు. ప్రకృతి, వ్యవసాయం, గ్రామీణ సంస్కృతులు సంప్రదాయలపై పలు ప్రసంగాల్ని కొంత కాలం చేశారు. తాడేపల్లి శివరామకృష్ణారావు కలం నుంచి జాలువారిన అక్షరాలు అభ్యుదయ పంథాను ఆవిష్కరించాయి. ప్రతికారంగంలోకి కొత్తగా వచ్చేవారిని ప్రోత్సహిస్తూ, నిష్ణాతులుగా తయారు చేయటంలో తాడేపల్లి శివరామ కృష్ణారావు చేసిన కృషిని పలువురు జర్నలిస్టులు గుర్తు చేసుకొన్నారు. శివరామకృష్ణారావుకు ఇద్దరు సోదరులు, సోదరి, కుమార్తె ఉన్నారు. తాడేపల్లి వెంకటేశ్వరరావు కరణం ద్వితీయ పుత్రుడు శివరామకృష్ణారావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ-క్రాప్ నమోదు గడువు పొడిగింపు

విశాలాంధ్ర-వీరులపాడు: ఖరీఫ్-2023 పంటకాలంలో వేసిన పంటలను ఈ-క్రాప్ నందు నమోదు గడువు ను సెప్టెంబర్ 30 వరకు పొడగించినట్లు మండల వ్యవసాయ అధికారి బి.జోగేంద్ర ప్రసాద్ తెలిపారు. మండలంలోని రైతులు అందరూ ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రం వద్ద తప్పనిసరిగా తాము వేసిన పంటలు పెసర, ప్రత్తి, మొక్కజొన్న, నువ్వులు, మిర్చి, వరి మరియు కందులు మొదలగు పంటలను విధిగా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవలెనని తెలిపారు. ఈ-క్రాప్ నమోదు అయిన వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలు పంట నష్ట పరిహారం,వైఎస్సార్ ఉచిత పంటల భీమా పథకం,సున్నా వడ్డీ పంట రుణాలు, కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడం మొదలైనవి వర్తిస్తాయన్నారు.ఈ-క్రాప్ నందు పంట నమోదు చేయించుకోవడంతో పాటు ప్రతీ రైతు ఈ-కే వై సి కూడా తప్పనిసరిగా చేయించుకోవాలని రైతులకు సూచించారు.

వృద్ధి చెందుతున్న పర్యాటకం

విశాలాంధ్ర-విజయవాడ : ప్రపంచంలోనూ, మనదేశంలోనూ పర్యాటకరంగం వృద్ధి చెందుతోందని, పర్యాటకులకు వినోదాన్ని అందించటమే కాకుండా మనదేశానికి విదేశీమారకద్రవ్యాన్ని సమకూరుస్తుందని ప్రొఫెసర్ వరప్రసాదమూర్తి రెక్టార్ అన్నారు. ఆచార్యనాగార్జున యూనివర్శిటీలో బుధవారం ప్రపంచ పర్యాటకరంగ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ వరప్రసాదమూర్తి రెక్టార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పర్యాటకం ప్రతిమనిషికి జీవితంలో ఒక భాగమని అన్నారు. జీవితంలో పావువంతు పర్యాటకంతో ముడిపడి వుంటుందని పర్యాటకరంగం ప్రాముఖ్యతను వివరించారు. ప్రత్యేక అతిథిగా వచ్చిన ఐజీ (రీటైర్డ్) జె.ఎస్.ఎస్.డి.ప్రసాద్ మాట్లాడుతూ పర్యాటక రంగం ప్రాముఖ్యతను అలాగే భద్రతను గురించి ప్రసంగించారు. మరో అతిథి డాక్టర్ కె.రజశిఖామణి(రిటైర్డ్ ఎస్పీ) మాట్లాడుతూ పర్యాటకంలో ఆహారం ప్రధానమైనది, ప్రత్యేకించి స్థానిక ఆహార విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే ఇతర ప్రాంతాల్లో పర్యాటక కేంద్రాలకు వెళ్ళినప్పుడు ఎలా మేలగాలో కూడా తెలిపారు. యూనివర్శిటీ డీన్ డాక్టర్ నాగరాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికీ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు పరిశోధకుల సాంస్కృతిక కార్యక్రమాలను చూసి సంతోషం వ్యక్తం చేశారు. విజయవాడ నుంచి వచ్చిన కుంగ్‌ఫూ, విద్యార్థుల బృందం మార్షల్ ఆర్ట్స్, ప్రదర్శించారు. ఇది కార్యక్రమంలో పాల్గొన్న వారిని బాగా ఆకర్షించింది. క్విజ్, టూరిస్ట్ సర్క్యూట్, స్పాట్ పేయింటింగ్, సోలోడాన్స్, సోలోసింగింగ్, షార్ట్ వీడియో తయారు తదితర అంశాలలో ఆర్ట్స్ కాలేజీ విద్యార్థులకు జరిగిన పోటీలో విజేతలకు మేమొంటోలను రెక్టార్ ప్రదానం చేశారు. ఇతర అతిథులకు, సాంస్కృతిక కళాకారులకు, మార్షల్ ఆర్ట్స్, ప్రదర్శించిన వారికి రెక్టార్ సన్మానించారు. పర్యాటక రంగ బోధకులు, స్కాలర్స్, విద్యార్థులు పాల్గొని ఈ విజయాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు.

శ్రోతలపై వర్షించిన సినీ స్వరసుమాల జల్లు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : శ్రీ కళాభారతి సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు శింగంశెట్టి పెదబ్రహ్మాంను స్మరించుకుంటూ నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంత్యుత్సవాల సందర్భంగా సంస్థ వార్షికోత్సవ వేడుకలలో బుధవారం సాయంత్రం హనుమంతరాయ గ్రంథాలయ వేదికపై జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతలపై స్వరసుమాల జల్లును వర్షింప చేస్తూ సాగింది. గాయనీ గాయకులుగా పావని, స్వాతి, శ్యాంప్రసాద్, రసూల్ బాబు, చంద్రశేఖర్, డేవిడ్ రాజు లు శిలలపై శిల్పాలు, మల్లెపూలు గొల్లుమన్నవి, హోయి హోయిగా ఆమని సాగే, నేలతో నీడ అన్నది, ఈ నల్లని రాలలో, విన్నానులే ప్రియా, ఎక్కడ ఉన్నా ఏమైనా వంటి సంగీత సాహిత్యాల వైభవాన్ని చాటిన ఆణిముత్యాల పాటలను శృతిలయల సమ్మేళనంగా పాడి వినిపించారు. కార్యక్రమాన్ని పెదబ్రహ్మాం తనయుడు చంద్రశేఖర్ పర్యవేక్షణలో చింతకాయల చిట్టిబాబు నిర్వహించారు.

పబ్లిక్ నోటీసు

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE :: AT KAIKALUR.
O.S.No. 134 OF 2021,

Between:
1). Shaik Subhani.
2). Shaik Munni.
3). Shaik Baji. - Plaintiffs.
AND
1). Shaik Mahabub Jhani.
2). Shamshad Bhegam. - Defendants.
To,
D-2. Shamshad Bhegam, W/o. Patan Subhani, R/o. D.No.19-17/1-99/2, Rajarajeswaripeta, Mahamkalam Gudi Road, Vijayawada, Vijayawada J.C.J.C.

పై నెంబరు దావాను వాదులు ప్రతివాదుల పై పర్మినెంటు ఇంజెంక్షన్ ఉత్తర్వులు నిమిత్తం దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో 2వ ప్రతివాదికి కోర్టు నుండి ఎన్నిసార్లు దావా సమన్లు మరియు ఐ.ఎ.నెం.128/ 2021రులో నోటీసులు పంపినను 2వ ప్రతివాది పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున పబ్లికేషన్ ద్వారా దావా సమన్లు మరియు ఐ.ఎ.నెం.128/2021 రులో నోటీసులు అమలుకు శ్రీ కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చి యున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారం మీరు ది.06-10-2023వ తేదీన ఉదయం 10:30 గం॥లకు పై కోర్టు నందు స్వయముగా గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణ లున్న తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తదుపరి ఉత్తర్వులు పొందబడును.

వాయిదా తేది: 06-10-2023.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

పి. పవన్‌కాంత్, వాదుల తరపు న్యాయవాది, అడ్వకేటు, కైకలూరు, ఫోన్ నెం. 9490339161.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన Piramal Capital & Housing Finance Ltd., (Formerly known as Dewan Housing Finance Corporation Ltd), వారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునదిఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన కొల్లా నాగేశ్వరరావుగారి కుమారుడు గణేష్ కృష్ణ గారి పేరుతోగల ఒరిజినల్ విక్రయ దస్తావేజు ది.31-10-2014న ద.నెం.8953/2014గా రిజిష్టరు కాబడిన దస్తావేజు పోయినది మరియు దొరకలేదు. సదరు కొల్లా గణేష్ కృష్ణగారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి సర్వ సంపూర్ణ హక్కుదారుడై వున్నారు. కావున సదరు ఒరిజినల్ విక్రయ దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల నాకుగాని, నాక్లయింటుకు గాని తెచ్చి ఇవ్వగలరని అట్లుగాక సదరు దస్తావేజును ఎవరైనా ఉపయోగించి అన్యాక్రాంతములు వగైరాలు జరిపినయెడల అట్టి అన్యాక్రాంతములు చెల్లనేరవని, ఎవరికైనా దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఏవిధమైన గిఫ్టులు, మార్ట్‌గేజ్, ఇతర క్లయిములు వగైరాలు ఉన్నయెడల 7రోజుల లోగా దిగువఅడ్రస్ నందు వ్రాతపూర్వకమైన ఆధారాలతో సంప్రదించగలరు. గడువు లోగా ఎటువంటి క్లయిములు రానియెడల షెడ్యూలు ఆస్తి నిష్పేచిత ఆస్తిగా భావించబడును మరియు నాక్లయింటు హక్కులను బైండుచేయబాలవు.

షెడ్యూలు:1వ ఐయిటం:కృష్ణాజిల్లా, విజయవాడ తూర్పు జిల్లా, రిజిస్ట్రారు వారి పరిధిలోని, గుణదల సబ్.రిజిస్ట్రారు వారి యిలాకా,రామవరప్పాడు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరినటువంటిన్నీ, రామవరప్పాడు గ్రామ డి.సర్వేనెం.127/1రు దాఖలా చ.గ.140లు స్థిరాస్తి ఖాళీనివేశన స్థలమునకు హద్దులు: తూర్పు: యెక్కల నరసింహారావుగారు యితరులకు విక్రయించిన ఆస్తి.అ.30, దక్షిణం:కాటాబత్తుల సత్యనారాయణ వగైరాల ఆస్తి.అ.42లు, పడమర:అ.16లు వెడల్పుగలబజారు.అ.30, (మేమున్నూ, యితరులమున్నూ కలిసి జాయింటుగా చేరొక అ.8.0లు వదులుకున్న దారి), ఉత్తరం:యేమినేని శ్రీరామమూర్తి గారి ఆస్తి. అ.42లు.యీ హద్దుల మధ్య చ.గ.140లలో అనిర్దిష్టపు జాయింటు వాక్కు చ.గ.30లు స్థిరాస్తియున్నూ.

2వ ఐయిటం:డిటో నెంబర్లు దాఖలా, పైన తెలిపిన షెడ్యూలు దాఖలా మొత్తం స్థలములో రామవర ప్పాడుగ్రామ పంచాయితీ వారి వలన డి.టిస్.నెం.213/2013రు,ది.20-11-2013రుగా అప్రూవల్ కాబడిన ప్లాను దాఖలా శ్రీవినాయక రెసిడెన్సీ అను నామధేయముగల సామూహిక గృహ సముదాయములో సెకండు ఫ్లోరు,ఫ్లాటు.నెం.యస్.యఫ్.2రు చ.అ.647.18లుగల ఫ్లాటుకు హద్దులు:తూర్పు:ఓపెన్ టు స్కై,దక్షిణం:ఓపెన్ టుస్కై, పడమర:యీఫ్లాటుకున్నూ,ఫ్లాటు.నెం.యస్.యఫ్.1, యస్.యఫ్.2 ల్లకు మధ్యగల జాయింటుగోడ, ఉత్తరం:ఓపెన్ టు స్కై.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-8. సెల్: 9949533987
విజయవాడ, తేది: 27-09-2023

క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్

విశాలాంధ్ర- నందిగామ: లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ మరియు మణిపాల్ హాస్పిటల్ విజయవాడ వారిచే సంయుక్తంగా నిర్వహించి నటువంటి నందిగామ కె.వి.ఆర్ కాలేజీ నందు బ్రెస్ట్ స్క్రీనింగ్ క్యాంపు క్యాన్సర్ కు సంబంధించినటువంటి వ్యాధులు వచ్చే సూచనలు ఉన్నవారికి ఈ మిషన్ ద్వారా గా ముందస్తుగా స్క్రీనింగ్ చేసి నిర్ధారణ చేయబడతాయి దానివలన క్యాన్సర్ కు ముందస్తు జాగ్రత్తలు వహించి వారి ఆరోగ్యాన్ని మెరుగు పరచు కోవడం కోసం ఈ క్యాంపులు నిర్వహించడం జరిగిందని దానిలో భాగంగా ఈరోజు 90 మంది మహిళలు స్క్రీనింగ్ చేయించుకోవడం వలన ఒక నలుగురు మహిళలకు క్యాన్సర్ సింటమ్స్ ముందుగా తెలుసుకోవడం జరిగింది ఇలాంటి క్యాంపులు నిర్వహించడం వలన స్త్రీలకు వారి యొక్క భవిష్యత్తుకు మంచి జరుగుతుందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ చిన్న, కార్యదర్శి ఇన్ డాక్టర్ కే లక్ష్మీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిపాటి వాసు,మారం సత్యనారాయణ,ఎర్రం రెడ్డి గాంధీ, బొంతు రఘురామిరెడ్డి, నూకవరపు సాంబశివరావు, రామిరెడ్డి శ్రీధర్, రాయుడి నరసింహారావు, పురం శెట్టి రామారావు, డాక్టర్స్. అండ్ స్టాప్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహిళలకు సర్టిఫికెట్లు

విశాలాంధ్ర-నందిగామ రూరల్ : నందిగామ సుజనా ఫౌండేషన్ లో గత 3 నెలల టైలరింగ్ కోర్సు పూర్తి చేసుకున్న మొదటి బ్యాచ్ మహిళలకు సుజనా ఫౌండేషన్ కో ఆర్డినేటర్ వీరమచనేని కిరణ్ మరియు నందిగామ సుజనా ఫౌండేషన్ ఇంచార్జి కొంగర దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ ప్రదానోత్సవం జరిగింది ఈ కార్యకరమానికి ముఖ్య అతిథిగా నందిగామ చైతన్య విద్యా సంస్థల అధినేత అమరనేని రమేష్ బాబు హాజరయ్యి ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు టైలరింగ్ పూర్తి చేసుకున్న మహిళలంతా తమ జీవనోపాధికి ఈ నేర్చుకున్నదంతా వినియోగించు కోవాలని తద్వారా మహిళా సాధికారత వైపు అడుగులు వేసి సుజనా ఫౌండేషన్ యొక్క ఆశయాలను నెరవేర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో టైలరింగ్ శిక్షకురాలు బల్లి కోమలి కమారి,సుజనా ఫౌండేషన్ ఇంచార్జిలు సృజన్ కుమార్,ఇంతియాజ్,తరుణ్, హరి మరియు మహిళలు పాల్గొన్నారు

మొవ్వ డిగ్రీ కళాశాలలో రేపు రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కూచిపూడి : అక్టోబర్ రెండవ తారీకు గాంధీ జయంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా శాఖ (మచిలీపట్నం) ఆధ్వర్యంలో జిల్లాలోరక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఎంసీ మెంబర్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ శిబిరాన్ని మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 29న విద్యార్థులతో నిర్వహిస్తున్నట్లు బుధవారం వెల్లడించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా కార్యదర్శి భవిరి శంకర్నాథ్, జిల్లా కోశాధికారి కొండపల్లి బాలాజీ, మొవ్వ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం తరఫున కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షుడిగాను ఆరోగ్య కార్యకర్త కె రామాంజనేయులు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్ మాధవి తో మాట్లాడినట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా నిర్వహిస్తామని వివరించారు. దీనిలో భాగంగానే 30న మచిలీపట్నం ఎస్ఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో, అక్టోబర్ 2న సొసైటీ చల్లపల్లి చల్లపల్లిలో నిర్వహిస్తున్నామని వివరిస్తూ బుధవారం పెడన మండలం నందమూరి లోని శ్రీ వాసవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కాలేజీలో నిర్వహించామన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : షెడ్యూల్డు కులాల వర్గీకరణ రాజ్యాంగ నిబంధనల ప్రకారం సాధ్యం కాదని కేంద్రప్రభుత్వం, వివిధ రాష్ట్రప్రభుత్వాలు వ్యతిరేకించినప్పటికి ఇంకా కొంతమంది తమ స్వార్ధం కోసం ఎస్సీ వర్గీకరణ చేయాలని పట్టుబట్టడం అర్ధరహితమని వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు (పివిరావు) జాతీయ అధ్యక్షుడు పందు అశోక్ తెలిపారు.బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు రాజ్యాంగం అనుమతించదని కేంద్రసామాజిక న్యాయ, సాధికారిత శాఖ ఇప్పటికే స్పష్టం చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణ పై అభిప్రాయాలను తెలపాలంటూ కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను కోరిందని మెజారిటీ రాష్ట్రాలు వర్గీకరణను వ్యతిరేకించాయన్నారు.తాము తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ చేపట్టవద్దని కేంద్రానికి తెలిపామన్నారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణపై దాఖలైన పిటిషన్ రాజ్యాంగ విరుద్ధమైనదని దానిని కొట్టివేయాలని కోరుతూ సుప్రీంకోర్టుకు లేఖ రాయనున్నట్లు తెలిపారు. రాజ్యాంగం ప్రకారం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో 61 కులాలు, ఉపకులాలుగా ఉన్న షెడ్యూల్డుకులాలును వర్గీకరించడం అసాధ్యమని ఇది దళితుల ఐక్యతకు విఘాతం కల్గిస్తుందన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డుకులాల్లోని అసమానత కులపరమైనది కాక ప్రాంతపరమైనదని పేర్కొన్నారు. ప్రధానంగా మాల కులస్థులు కోస్తాంధ్రాలో ఎక్కువగాను, రాయలసీమ, తెలంగాణాలో మాదిగ కులస్థులు ఎక్కువగా ఉండటానికి దీనికి ప్రధానకారణమన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలకు ఎప్పుడు నుండో కేటాయించిన 27 సంక్షేమ పథకాలు ప్రారంభించాలని అంబేద్కర్ విదేశీ విధానాన్ని కొనసాగించాలని ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని అమ్మ ఒడి పథకం ద్వారా ప్రతి ఎస్సీ కుటుంబంలో ఇద్దరు పిల్లలకు అవకాశం కల్పించి అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు ఫీజు రియంబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ పథకాలు వర్తింపజేయాలి రాష్ట్రంలో అనేక చోట్ల అంబేద్కర్ విగ్రహాలు ధ్వంసం అయినప్పుడు ఎస్సీ,ఎస్టీ యువత అనేక చోట్ల రాస్తారోకోలు చేయడం వలన వారిపై పోలీసులు కేసులు పెట్టారు వాటిని ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఢిల్లీలో త్వరలో వందలాదిగా మాలలు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి లీగల్ సెల్, హైకోర్టు న్యాయవాది దావులూరి తారక ప్రసాద్,రాష్ట్ర అధ్యక్షులు గుమ్మాపు సూర్య వరప్రసాద్,జాతీయ ఉపాధ్యక్షులు పెయ్యల పరశురాముడు, జల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి నాతి శ్రీనివాసరావు,కొక్కిరిగడ్డ శ్యామ్,వార జార్జి రాజ్,పొన్నముండ బాలకృష్ణ,బొంతు శ్రీనివాస్, బద్దే రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులరేజేషన్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేస్తూ బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లును అమోదించటం, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కి ఏపిఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండి శ్రీనివాసరావు,కె.వి.శివారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాటను నిలబెట్టుకున్నారు ముందు ముందు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చట్టం చేసి, ఆయన ఉద్యోగులకు ఇచ్చిన హామీమేరకు మాట తప్పని మా జగనన్నగా కాంట్రాక్టు ఉద్యోగుల మనస్సును గెలుచుకున్నారన్నారు. అయితే 2014 జూన్ 2 నాటికి 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను మాత్రమే క్రమబద్ధీకరించేందుకు కేబినెట్ లో తీర్మానం చేసినప్పటికీ 2014 జూన్ 2 తర్వాత 5 సంవత్సరాల సర్వీస్ లో ఉన్న ప్రతి కాంట్రాక్టు ఉద్యోగులను రేగులరైజ్ చేసే చరిత్రలో నిలిచిపోయే ముఖ్యమంత్రిగా పేరు నిలుపుకున్నారన్నారు.ఈ ప్రక్రియలో వీలైనంత ఎక్కువమంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనే ఉద్దేశంతో ఇటీవల సర్వీసు నిబంధన తొలగించిందందుకు, అదేవిధంగా క్రమబద్ధీకరణపై త్వరలో ఉత్తర్వులు జారీ చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించటం అభినందనీయమన్నారు.అదేవిధంగా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ లో ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఈ నెలాఖరుకు జిపిఎఫ్, మెడికల్ బిల్లులు,సరెండర్ లీవ్ ల నగదు,పెండింగ్ బిల్లుల విడుదల చెల్లింపులకు సంబంధించి విధిగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వానికి ఈ విషయమై తమకు ఒత్తిడి ఎక్కువగా ఉందని, అదేవిధంగా ఏపి ఎన్జీవో సంఘ 21వ రాష్ట్ర మహాసభలలో ముఖ్యమంత్రి ప్రకటించిన 01.07.2022 నుండి రావలసిన డిఏను, వైద్య ఆరోగ్య శాఖలు చెందిన మహిళా ఉద్యోగులకు 5 రోజుల ప్రత్యేక సాధారణ సెలవులను మంజూరుచేస్తూ ఇచ్చిన హామీలపై ప్రభుత్వం దసరాకు ముందే ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

వైద్యరంగంలో వేగుచుక్క నేల రాలింది : గోళ్ల



విశాలాంధ్ర-పెదపారుపూడి : వైద్య రంగంలో వేగుచుక్క నేలరాలిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల సోమేశ్వరరావు మంగళవారం అన్నారు. మండలంలోని రావులపాడు గ్రామంలో జన్మించిన జెట్టు సోహన్ సింగ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ హోమియో వైద్యులుగా పేరుపొందిన ఆయన అన్నారు. సోహన్ సింగ్ రావులపాడులో పుట్టినప్పటికీ విజయవాడలో విద్యాభ్యాసం చేసి హైదరాబాదులో హోమియో రీసెర్చ్ సెంటర్ కు ప్రొఫెసర్ గా పని చేస్తూ విజయవాడ బీసెంట్ రోడ్ క్రాస్ లో హోమియోపతి హాస్పటల్ స్థాపించి పది రూపాయలు అడ్మిషన్ ఫీజు తో వైద్యం చేసే వారని ఆయన తెలిపారు. సోహన్ సింగ్ కు భార్య విమల, కుమార్తె నీలిమ ఉన్నారు. ఒక కుమారుడు ధర్మ కిరణ్ ఇంజనీరింగ్ చదువుతుండగా రోడ్డు ప్రమాదంలో మరణించారని తన కుమారుడు మరణ వార్త తెలియగానే ఈ లోకములో ఏమీ లేదనే తలంపుతో తన ఆస్తులు హైదరాబాదులో హోమియో రీసెర్చ్ సెంటర్ కు విరాళంగా రాసి ఇచ్చారని గోళ్ల తెలిపారు. అదే విధంగా గుడివాడలో డాక్టర్ గురురాజు హోమియో కాలేజ్ ప్రాంగణంలో తన సొంత నిధులు రూ 50 లక్షల తో రీడింగ్ రూమ్, అదనపు తరగతి గదులు నిర్మించారని ఆయన వివరించారు. అటువంటి మహోన్నతుడు ప్రజల కోసం వైద్యం చేసే హృదయం ఉన్న వ్యక్తి తమ గ్రామంలో జన్మించినందుకు గర్వపడుతున్నామని ఆయన తెలిపారు.

ఎస్ఎంఎఫ్జీ గృహశక్తి కార్యకలాపాల విస్తరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గృహ ఋణ కంపెనీల్లో ఒకటైన ఎస్ఎంఎఫ్జీ గృహశక్తి ఏలూరులో తమ మొదటి శాఖతో గృహరుణ పంపిణీ కార్యకలాపాలను విస్తరించింది. ఇది రాష్ట్రంలో సంస్థ కు 9వ శాఖ. రాష్ట్రమంతటా ఈ విస్తరణ, రాష్ట్రమంతటా వీలైనంత ఎక్కువ మందికి సరసమైన ధరల్లో గృహాలను అందుబాటులోకి తీసుకురావాలనే సంస్థ దృఢమైన లక్ష్యాన్ని ప్రదర్శిస్తుంది. గతంలో ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీగా గుర్తింపు పొందిన ఎస్ఎంఎఫ్జీ గృహశక్తి, తమ విస్తృతమైన అనుభవం, బలమైన పేరెంటేజ్, దేశవ్యాప్తంగా డిస్ట్రిబ్యూషన్,బలమైన రిస్క్ మేనేజ్మెంట్ ఫ్రేమ్ వర్క్ తో గృహ, గృహాభివృద్ధి, గృహ నిర్మాణం, గృహ విస్తరణకు తనఖా రుణాలు, మధ్య స్థాయి డెవలపర్లకు కొత్త లేదా పునఃవిక్రయం వాణిజ్య ఆస్తి, వాణిజ్య ప్లాట్లు, నిర్మాణ ఫైనాన్స్ కోసం రుణాలు సహా విస్తృతమైన రుణాల పోర్ట్ ఫోలియోను కలిగి ఉందని ఎస్ఎంఎఫ్జీ గృహశక్తి మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దీపక్ పాట్కర్ పేర్కొన్నారు.

అతిథి టూర్స్ అండ్ ట్రావెల్ ఏజెన్సీకి అవార్డ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పర్యాటక రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ట్రావెల్ సంస్థలకు ఇచ్చే పురస్కారాలు అందుకున్నాయి. విజయవాడకు చెందిన అతిథి హాలిడేస్ సంస్థకు బెస్ట్ ఎమర్జింగ్ ట్రావెల్ కంపెనీ ప్రమోషన్ విభాగంలో అవార్డును బహుకరించారు. ఈ అవార్డును పర్యాటకశాఖ మంత్రి రోజా చేతుల మీదుగా పర్యాటకశాఖ ముఖ్యకార్యదర్శి రజత్ భార్గవ, పర్యాటక అభివృద్ధి సంస్థ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ , మేనేజింగ్ డైరెక్టర్ కన్నబాబు చేతుల మీదుగా అవార్డ్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా అతిథి హాలిడేస్ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టూరి భార్గవి మాట్లాడుతూ అవార్డును అందజేసినందుకు పర్యాటక శాఖకు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో విజయవాడ పరిసర ప్రాంత ప్రజలకు వివిధ ప్రాంతాల సందర్శన వెళ్లేందుకు వీలుగా అనేక రకాల ప్యాకేజీలను అందిస్తామని తద్వారా రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే విషయంలో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

గణేష్ ఊరేగింపు, నిమజ్జనం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: చెన్నుపాటి శ్రీను యువత ఆధ్వర్యంలో అరండల్ పేట వద్ద గణేష్ ఊరేగింపు,నిమజ్జన కార్యక్రమం బుధవారం సాయంత్రం ఆంగ రంగవైభవంగా జరిగింది. తొలుత నగర ప్రముఖులు చెన్నుపాటి శ్రీను వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు ప్రారంభించారు. ఊరేగింపు నగరంలోని విజయ టాకీస్ సెంటర్ మీదుగా ఏలూరు రోడ్ వద్ద ఎంతో పెద్ద ఎత్తున జరిగింది. బేతాళ నృత్యాలు,కోలాటం,పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.ఈ సందర్భంగా చెన్నుపాటి శ్రీను మాట్లాడుతూ తెలుగు వంశీ కృష్ణ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా గణేష్ ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని అన్నారు. తొమ్మిది రోజులపాటు విశేష పూజ కార్యక్రమాలతో పాటు ప్రతి రోజూ సంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారని అన్నారు.ఈ సందర్భంగా వంశీ మిత్ర బృందం ను అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా గణేష్ వేడుకలు నిర్వహించేందుకు పూర్తి సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు ఎం.వినయ్, వై.అప్పన్న, ఎస్. చిన్నా, టీ.గణేష్, ఎస్. కె.సాయిబాబు పాల్గొన్నారు.

1200 మందికి అన్న సమారాధన

విశాలాంధ్ర-కూచిపూడి : వినాయక చవితి మహోత్సవాలను పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రమైన మొవ్వలో యాదవుల బజారులో 1200 మందికి పైగా అన్న సమారాధన నిర్వహించారు. వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తున్న యాదవసామాజిక వర్గం భారీ స్థాయిలో నిర్వహించిన అన్న సమారాధన అనంతరం విగ్రహాన్ని మైకుల హోరుతో డప్పు వాయిద్యాలు నడుమ పురవీధులలో ఊరేగింపు నిర్వహించి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.

మండపంలో అన్నదానం

విశాలాంధ్ర- కంచికచర్ల : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కంచికచర్ల గ్రామంలో పోలీసు స్టేషన్ ప్రక్కన ఉన్న వాణిజ్య గణపతి మండపంలో బుధవారం నాడు వడపోలు పూజలు కమిటీ సభ్యులు చిట్యాల మురళి దంపతులు చిట్యాల అంజి దంపతులు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి మండపాలలో గణపతి విగ్రహాలు ఏర్పాటు చేసి సుందరంగా పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీసు స్టేషన్ దగ్గర ఏర్పాటు చేసిన వాణిజ్య గణపతి మండపంలో ఈనెల 28 వ తేదీ గురువారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం 4 గంటలకు 18 కేజీలు,12 కేజీల లడ్డు వేలం పాటలు జరుగుతుందని సాయంత్రం 5 గంటలకు భారీ ఎత్తున కనుల మిరుమిట్లు గొలిపే విద్యుత్ లైటింగ్ తో మేళ్ళ తాళ్లలతో బాణాసంచా తో వినాయకుడు విగ్రహాని కంచికచర్ల పురవీధులలో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేయడం జరుగుతుందని కమిటీ సభ్యులు బత్తుల శ్రీనివాసరావు,వాలవ ప్రసాద్, చిట్యాల మురళి,కొమ్మనబోయిన శ్రీనివాసరావు, ద్యాప బాబీ, మండల సుధాకర్, తెలిపారు.

చవితి వేడుకల్లో జడ్పీటీసీ పాలంకి విజయభాస్కరరెడ్డి

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : మండలంలోని కూనప రాజుపర్వ బస్టాండ్ సెంటర్ వద్ద నిర్వహించిన వినాయక పూజ వేడుకల్లో రెడ్డిగూడెం జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కరరెడ్డి బుధవారం పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని అనుగ్రహంతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి, ప్రజలందరికి శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. బస్టాండ్ సెంటర్ లో గణేష్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తోటకూర రవిబాబు, సర్పంచ్ మాతంగి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ రామిశెట్టి బాబూరావు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజీకు అటానమస్ హోదా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడలోని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యాసంస్థకు యుజీసీ నుండి అటానమస్ హోదా లభించినట్లు ఆ విద్యాసంస్థ కార్యదర్శి పడమటి లక్ష్మణస్వామి చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు 106 సంవత్సరాల చరిత్ర కలిగిన హిందూహైస్కూల్ కమిటీ ఆధ్వర్యంలో 2008లో నగరం నడిబొడ్డున ఏర్పాటు చేసిన తమ విద్యాసంస్థ అభివృద్ధిపథంలో ముందుకు సాగుతుందన్నారు. నూతనంగా ఏర్పాటైన కళాశాలల్లో తమ విద్యాసంస్థ అన్ని విధాలుగా విజయాలను అందుకొని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతుందని వివరించారు. ప్రధానంగా నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్ ద్వారా గుర్తింపు పొందిన తమ విద్యాసంస్థ ఇటీవల నాక్ ఏ డబుల్ ప్లస్ సాధించిందన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక మార్కులతో ఈ ర్యాంకును సాధించి బొలిక సదుపాయాల కల్పనలో అర్హతగా ఉన్నట్లుగా గుర్తింపు పొందిందన్నారు. దీని ద్వారా నేడు యుజీసీ నుండి పది సంవత్సరాలకు అటానమస్ హోదాను కల్పిస్తూ ఉత్తర్వులు వచ్చాయని వివరించారు. దీని వలన విద్యార్థులకు మరింత మేలైన బోధనను అందించటమే కాకుండా వారిని మరింత సమర్ధవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా ఉపాధి వైపుగానూ వారికి పెట్టడానికి, విద్యార్థుల ఉపాధి అవకాశాలను తీర్చిదిద్దేందుకు అవసరమైన సర్టిఫికెట్ల ఆయా కోర్సుల్లో పొందుపరచటానికి ఈ అటానమస్ హోదా అందగా ఉంటుందన్నారు. దీని ద్వారా తమ కళాశాల మరింత ప్రతిష్టగా ఉండబోతున్నట్లు పేరుపొందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో కళాశాల కోశాధికారి కొత్తమాసు వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు హరగోపాల్, సూరిబాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ జే లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పతంజలిశాస్త్రి, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ మణికంఠ, డీన్ అడ్మిషన్స్ డాక్టర్ వీ విజయదుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

'రిస్క్ కాంప్రహెన్షన్'పై ఇన్వెస్టర్ అధ్యయన ఫలితాలను వెల్లడించిన యాక్సిస్ మ్యూచువల్ ఫండ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మ్యూచువల్ ఫండ్ హౌస్ లో ఒకటైన యాక్సిస్ మ్యూచువల్ ఫండ్, భారతీయ పెట్టుబడిదారులలో 'రిస్క్ కాంప్రహెన్షన్'ని నిర్ధారించడానికి పెట్టుబడిదారుల సర్వేను నిర్వహించింది. దేశవ్యాప్తంగా 1700 మంది యాక్సిస్ ఎంఎఫ్ పెట్టుబడిదారుల నుండి ఈ సర్వేకు స్పందనలు అందాయి. మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టింగ్ లో ఇన్వెస్టర్ వైఖరి, రిస్క్ ల అవగాహనపై పరిజ్ఞానాన్ని పొందడం ఈ అధ్యయనం లక్ష్యం. సర్వే నుండి తీసుకోబడిన అంశాలపై యాక్సిస్ ఏఎంసీ ఎండీ అండ్ సీఈఓ బి గోప్ కుమార్ వ్యాఖ్యానిస్తూ "యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ వద్ద, పెట్టుబడిదారులకు తమ పెట్టుబడి ప్రయాణంలో నావిగేట్ చేయడంలో సహాయపడటమే కాకుండా వారి ఆర్థిక లక్ష్యాలు, మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్టింగ్ వివిధ అంశాలను అర్థం చేసుకోవడంలో సహాయపడటానికి బాధ్యతాయుతమైన పెట్టుబడి భాగస్వాములుగా మా పాత్రకు మేము విలువిస్తాము" అని అన్నారు.

మిస్ & మిస్సెస్ ఆంధ్రప్రదేశ్ 2023

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : బందరు రోడ్డులోని బిఎస్ఆర్ గోల్డెన్ డైమండ్స్ షో రూమ్ నందు బి.ఎస్ ఆర్ గోల్డ్ సతీష్ అద్దాల నిర్వహించబోతున్న మిస్ అండ్ మిస్సెస్ ఆంధ్రప్రదేశ్ 2023 బ్రోచర్ లాంచ్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్గనైజర్ సతీష్ అద్దాల మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా మిస్ అండ్ మిస్సెస్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రిజిస్ట్రేషన్ కావాలనుకునే ఔత్సాహికులు ఇన్స్టాగ్రామ్ లో మిస్ అండ్ మిసెస్ ఆంధ్రప్రదేశ్ పేజీ పేరు ద్వారా రిజిస్టర్ కావచ్చు అని చెప్పారు. ఆన్ లైన్ లో పోస్ట్ పెట్టిన వెంటనే 200 మెంబర్స్ రిజిస్టర్ అయ్యారని చెప్పారు. అక్టోబర్ 18 న హోటల్ హయత్ లో గ్రాండ్ ఫినాలే జరుగుతుందని పేర్కొన్నారు. గ్రాండ్ ఫినాలే కు టాలీవుడ్ నుండి దర్శకుడు శ్రీకాంత్ అద్దాల, ప్రముఖ కెమెరా మెన్ చోటా కె నాయుడు, శ్రీరామ్ బన్ని వాస్, హీరో సుహాస్ తదితర ప్రముఖులు హాజరు అవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బిఎస్ఆర్ గోల్డ్ ఎంతో సహకారం అందించిందని తెలిపారు. పోటీలలో 35 మిస్ కేటగిరి, 25 మిసెస్ కేటగిరిలు ఫైనలిస్టులను ఎంపిక ఆయన వారికి దుస్తులు, జ్యువెలరీ తామే అందిస్తామని తెలిపారు. తమ షో నుండి చాలా మంది సినిమాల్లో, బిగ్ బాస్ కు వెళ్లారని చెప్పారు. ఫ్యాషన్ రంగం పై ఆసక్తి ఉన్నవారు మిస్ అండ్ మిసెస్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో రిజిస్టర్ అయ్యి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అంతకు ముందు మోడల్స్ ర్యాంప్ పై హొయలొలికిస్తూ ఫ్యాషన్ షో నిర్వహించారు. విలేకరుల సమావేశం లో బి ఎస్ ఆర్ జువెలర్స్ డైరెక్టర్ ని హెచ్ రమేష్,ఫ్యాషన్ ఫ్లైర్ (క్రాంతి, వహాబ్ హబీబ్ సుభాన్ ,వరప్రసాద్,మాజీ మిసెస్ ఆంధ్రప్రదేశ్ నిహారిక భగవాన, మాజీ మిసెస్ ఆంధ్రప్రదేశ్ ప్రియ తేజ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా ఉచిత హార్ట్ హెల్త్ చెకప్ అందిస్తున్న కామినేని హాస్పిటల్స్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 29న నిర్వహించుకునే ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా కామినేని హాస్పిటల్స్ సమాజంలో గుండె ఆరోగ్యాన్ని పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేస్తోంది. లైవ్ లైఫ్ హార్ట్ ఫుల్లీ అనే థీమ్ తో హాస్పిటల్ అవసరమైన వారికి ఉచిత హార్ట్ చెక్-అప్ ను ప్రకటించింది. కామినేని హాస్పిటల్స్ గుండె ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను గుర్తిస్తుంది. సమాజ శ్రేయస్సు కోసం తన నిబద్ధతలో భాగంగా, సెప్టెంబర్ 29, 2023న ప్రత్యేకమైన ఉచిత హార్ట్ హెల్త్ చెకప్ ప్యాకేజీని అందజేస్తోంది. ఈ ప్యాకేజీలో అవసరమైన రోగనిర్ధారణ పరీక్షలు, ఈ సీ జి 2డి ఎకో, మరియు కార్డియాలజిస్ట్ తో సంప్రదింపులు అన్నీ పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సేవలతో పాటు, యాంజియోగ్రామ్ ‌లు అవసరమయ్యే వ్యక్తులకు కామినేని హాస్పిటల్స్ తన సహాయ హస్తాన్ని అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడలోని కామినేని హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ, "కామినేని హాస్పిటల్స్ లో, మన సమాజం యొక్క ఆరోగ్యం, శ్రేయస్సు కోసం మేం ప్రగాఢంగా కట్టుబడి ఉన్నామన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవం ఆరోగ్యకరమైన హృదయాన్ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యత ను గుర్తు చేస్తుంది. మా ఉచిత హార్ట్ హెల్త్ చెకప్, యాంజియోగ్రామ్ ప్రోగ్రామ్ తో, తమ హృదయ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చురుకైన చర్యలు తీసుకోవాలని వ్యక్తులను ప్రోత్సహించడం మా లక్ష్యమన్నారు. ఎటువంటి ఖర్చు లేకుండా ఈ అవసరమైన సేవలను అందించడం ద్వారా, అనేక మంది జీవితాలపై సానుకూల ప్రభావం చూపాలనుకుంటున్నాం అని అన్నారు. కామినేని హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా గుండె సమస్య లు లేదా ప్రమాద కారకాల చరిత్ర ఉన్నవారు, సమగ్ర గుండె ఆరోగ్య అంచనా కోసం ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు కామినేని హాస్పిటల్స్ కోరుతోందని" అన్నారు. ఈ ఉచిత హార్ట్ హెల్త్ చెకప్ (ఉచిత యాంజియోగ్రామ్ తో పాటు) సెప్టెంబర్ 29న ఉదయం 10.00 నుండి సాయంత్రం 4.00 గంటల మధ్య కామినేని హాస్పిటల్స్ పోరంకి - విజయవాడలో నిర్వహించబడుతుందన్నారు. ఈసీజీ, 2డిఈకో ఎకో, అల్ఫాన్, లిపిడ్ ప్రొఫైల్ మరియు కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్ తో కూడిన కార్డియాక్ చెక్-అప్ ప్యాకేజీ కేవలం రూ.999కి సెప్టెంబర్ 29 నుండి నెల రోజులపాటు అందుబాటులో ఉంటుందని వివరించారు.

విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 30న శంఖారావ స్ఫూర్తి దినోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : ఆంధ్ర ప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ నెల 30 వ తేదీ శంఖారావ స్ఫూర్తి దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు పాతూరి హనుమంతరావు తెలిపారు. బుధవారం విజయవాడ పటమట లోని బ్రాహ్మణుల దేవాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018లో 50 వేల మందితో బ్రాహ్మణుల సమాజం విశ్వబ్రాహ్మణ శంఖారావాన్ని పూరించిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా ఈ పండుగ నిర్వహిస్తున్నట్లు హనుమంతరావు తెలియజేశారు. గత సంవత్సరం గుంటూరు నగరంలో పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహించి వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వానికి విశ్వబ్రాహ్మణ సమస్యలను నివేదించినట్లు తెలియజేశారు. దీనిలో భాగంగానే ఈ సంవత్సరం ప్రభుత్వ అధికారికంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా అన్ని జిల్లాల్లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో మిగిలిన విశ్వబ్రాహ్మణుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా శంఖారావం సభ ద్వారా ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులకు దృష్టికి తీసుకువెళ్లేందుకు పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. దీనిలో భాగంగానే ఈ సంవత్సరం ఎన్టీఆర్ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దీనికి రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల నుండి విశ్వబ్రాహ్మణులు పెద్ద ఎత్తున పాల్గొంటారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం కార్యవర్గ సమావేశ తీర్మానాలు కొన్ని జిల్లాలలో జిల్లా కమిటీలలో ఏర్పడిన ఖాళీలకు ఈ సమావేశంలో నిర్ణయం తీసుకొని విస్తృతస్థాయి సమావేశంలో నిర్ణయం మేరకు కమిటీల ప్రమాణ స్వీకారం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ పంచ వృత్తుల ప్రదర్శన బొమ్మల వీటిలో ఏటికొప్పాక బొమ్మలు కళాకృతి బొమ్మలు ఇతర విశ్వకర్మలు ప్రతిభను సంబంధించిన ప్రదర్శనలు ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు పి. పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆరో వార్షికోత్సవ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించే శంఖారావ స్ఫూర్తి దినోత్సవ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లాలోని కమిటీ నాయకులు సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాడికొండ రంగారావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కె సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు కోటేశ్వరరావు, కోశాధికారి రాంబాబు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ సిద్ధాంతి శివాజీ, కోశాధికారి నరసింహ చార్యులు, అధికార ప్రతినిధి కిరణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.